క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి విరాళం



మరికల్: మండల కేంద్రంలో నిర్మిస్తున్న సరస్వతి ఆలయ నిర్మాణానికి తనవంతు సాయంగా శనివారం రిటైర్డ్ ఆర్మీజవాన్ విరాళం అందజేశారు. మరికల్‌కు చెందిన కుర్మయ్య ఆలయం నిర్మాణపనుల నిమిత్తం అందించిన ఆర్థిక సాయాన్ని ఆలయ కమిటీ సభ్యులు దుబాయ్ రాములుకు అందజేశారు. కార్యక్రమంలో దుబాయ్ రాములు, కొండా రెడ్డి పాల్గొన్నారు.

ఖోఖో సౌత్‌జోన్ పోటీలకు ఎంపిక



ఊట్కూరు: మండలంలోని బిజ్వార్ గ్రామానికి చెందిన నలుగురు విద్యార్థులు ఖోఖో క్రీడల్లో పాలమూరు యూనివర్సిటీ జట్టుకు ఎంపిక య్యారు. గ్రామానికి చెందిన కమలాకర్, అశోక్, సోనాలిక, లిఖిత తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీలో జరిగే ఆలిండియా సౌత్‌జోన్ యూనివర్సిటీ పోటీలలో పాలమూరు యూని వర్సిటీ జట్టు తరపున పాల్గొనున్నారు. అనంతరం గ్రామస్తులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



మక్తల్: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చిత్రటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ.. దేశమంతా ఆలోచించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కులగణన చేపడుతుందని, దీనితో రాజకీయం, ఆర్థిక, విద్యాపరంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కులగణనకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చంద్రకాంత్‌గౌడ్, గణేష్ కుమార్, కట్టసురేష్, జి.నారాయణ, రవికుమార్, తాయప్ప, ఆంజనేయులు, ఫయాజ్, శంశోద్దీన్, గోవర్ధన్ రవికుమార్ పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు చేపట్టాలి..



మద్దూరు: మద్దూరు నుంచి ఖాజీపూర్‌కు వెళ్లే రోడ్డు పూర్తిగా పాడైపోయిందని మరమ్మతు చేపట్టాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఖాజీపూర్ వెళ్లే రహదారిపై ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ.. మద్దూరు నుంచి ఖాజీపూర్, కానుకుర్తి మీదుగా కర్ణాటక రాష్ట్రం వస్తుందన్నారు. దాదాపు 20కిలో మీటర్ల రహదారి ముళ్ల కంచెలు పెరిగి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. వెంటనే డబుల్ రోడ్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు అశోక్, మహమ్మద్‌అలీ, గ్రామస్తులు సాయిలు పాల్గొన్నారు.

కళాశాలకు ప్రహరీ నిర్మించాలి



మాగనూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ నిర్మాణం చేపట్టాలని విద్యార్థులు, మండల ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం కళాశాలకు ప్రహరీ లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వాపోతున్నారు. గతంలో ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ప్రహరీ నిర్మాణం చేపడుతామని తెలిపిన, నేటికి ఏళ్లు గడుస్తున్నా అది ఆచరణలోకి మాత్రం రావడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కళాశాలకు ప్రహరీ నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



గొర్లోనిబాయిలో..



మరికల్‌లో సర్వేను పరిశీలిస్తున్న రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ బెన్‌షాలం..



ఊట్కూర్‌లో..



నర్వలో..

ముమ్మరంగా సమగ్ర ఇంటింటి సర్వే

మరికల్/ధన్వాడ: నిబంధనల ప్రకారం కులగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ బెన్‌షాలం సూచించారు. మండలంలోని ప్రారంభమైన మొదటిరోజు కుల గణన సర్వేను ఆయన పరిశీలించారు. ఈ మేరకు.. కులగణనకు సంబంధించిన అంశాలను పొందుపర్చిన పుస్తకంలో పేర్కొన్న విషయాలను కుటుంబ సభ్యులను అడిగి ఫారాన్ని నింపాలన్నారు. రోజుకు పది కుటుంబాల వివరాలను సేకరించాలని సూచించారు. ఎంపీడీఓ కొండన్న, ఎంపీఓ పావని, కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

– ధన్వాడలో సర్వే కార్యక్రమంలో భాగంగా సర్వేను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు.

53మంది ఎన్యూమరేటర్లు..

మక్తల్: మండలంలోని ఆయా గ్రామాల్లో ఇంటింటి సర్వేలో భాగంగా జిల్లా అధికారి జాన్‌సుధాకర్, ఎంపీడీఓ రమేష్, ప్రత్యేక అధికారి మిథిన్ చక్రవర్తి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ మేరకు.. ఎక్కడా పొరపాట్లు లేకుండా సర్వే ఉండాలని, అందుకు గ్రామాల్లో ప్రజలు సహకరించాలని అధికారులు సూచించారు. ఈ సర్వేలో 53మంది సిబ్బంది, ఆరుమంది సూపర్‌వైజర్లులను నియమించారు.

మద్దూరు: మండలంలోని ఇంటింటి సర్వేలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా పక్కాగా నిర్వహించాలని జిల్లా సీపీఓ యోగానంద్ ఎన్యూమరేటర్లకు సూచించారు. పట్టణంలోని స్థానిక ఎంపీడీఓ నర్సింహారెడ్డితో కలిసి సర్వేను పరిశీలించారు. సర్వేలో ఎక్కడ తప్పులు లేకుండా చూసుకోవాలని ఎన్యూమరేట్లకు ఆయన సూచించారు.

నారాయణపేట టౌన్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వేను స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీత వివిధ వార్డుల్లో పర్యవేక్షించారు. ఈమేరకు.. సర్వేకు వచ్చే ఎమ్యునరేటర్లకు వారు అడిగిన సమాచారం ఇచ్చి వారికి సహకరిస్తున్నారని తెలిపారు.



మద్దూరులో సర్వేను పరిశీలిస్తున్న సీపీఓ యోగానంద్

కోస్గి మున్సిపాలిటీలో..

కోస్గి మున్సిపాలిటీలో ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి, కుటుంబం సభ్యుల వివరాలతోపాటు అన్నిరకాల వివరాలు తెలుసుకొని నమోదు చేసుకున్నారు. ఈ సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లకుండా మున్సిపాల్ కమిషనర్ నాగరాజు, మండల పరిధిలో ఎంపీడీఓ శ్రీధర్ సర్వేను పర్యవేక్షించారు.

కొత్తపల్లి మండలం 13 పంచాయతీలో..

మండల పరిధిలోని 13 పంచాయతీల్లో సర్వే చేసేందుకు ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి సర్వే ప్రారంభించారు. ఈ మేరకు.. ఆయా గ్రామాల్లో కుటుంబాల పూర్తి వివరాలను నమోదుచేసినట్లు సూపర్ వైజర్ నర్సింహులు తెలిపారు.

సర్వేలో తప్పులు లేకుండా..

మాగనూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన కుటుంబ సర్వేను ఎంపీడీఓ రహమతుద్దీన్ పరిశీలించారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ.. సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా వివరాలు సేకరించాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

నర్వ: మండలంలోని ఆయా గ్రామాల్లో ఎన్యూమరేటర్లు ఫార్మట్‌లో ఉన్న అనేక ప్రశ్నలకు కుటుంబ సభ్యులు కొన్నింటికి మాత్రమే సమాధానాలు చెబుతున్నారు. కురుమూర్తి జాతర సందర్భంగా శుక్రవారం ఆయా గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రజలు తరలి వెళ్లడంతో ఇళ్ల వద్ద అందుబాటులో లేకపోవడంతో సర్వే కాస్త నెమ్మిగించింది.

పూర్తి వివరాలు సేకరించాలి..

ఊట్కూరు మండలంలోని ముగ్దంపూర్, పగిడిమారి, అమీన్‌పూర్, ఓబులాపూర్ తదితర గ్రామాల్లో ఎంపీడీఓ ధనుంజయ్యగౌడ్, తహసీల్దార్ రవి సర్వేను పరిశీలించారు. ఈ మేరకు.. ఎంపీడీఓ మాట్లాడుతూ.. ఎన్యూమరేటర్లు విధిగా ఇంటింటికీ వెళ్లి పూర్తి సమాచారాన్ని రాబట్టాలని వారు కోరారు. కార్యక్రమంలో అధికారులు లక్ష్మీనర్సింహారాజు, చరణ్ పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని ఆయా గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వే ముమ్మరంగా సాగుతుంది. ఎంపీడీఓ ఆధ్వర్యంలో ఎన్యుమనేటర్లు ఇంటింటికీ తిరిగి వివరాలు నమోదు చేసుకుంటున్నారు. వారి ఉపాధి ఆర్థిక, విద్య తదితర అంశాలపై వివరాలు తీసుకున్నారు.



ముదుమాల్‌లో..



పేటలో సర్వేను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ సునీత



మాగనూర్‌లో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రహమతుద్దీన్



కోస్గిలో ..



మక్తల్‌లో సర్వేలో పాల్గొన్న జిల్లా అధికారి జాన్ సుధాకర్

నేడు బీజేపీ ఎన్నికల కార్యశాల

నారాయణపేట టౌన్: సంస్థాగత ఎన్నికల జిల్లా కార్యశాల ఈ నెల 10న మధ్యాహ్నం 3గంటలకు జిల్లా కేంద్రంలోని లక్ష్మి ఫంక్షన్ హాల్ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు పి. శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరు సమయానికి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బాపూనగర్ కమాన్ ప్రారంభం



నారాయణపేట టౌన్: స్థానిక బాపూనగర్ కాలనీ వాసులను చిరకాలంగా ఊరిస్తున్న కాలనీ బోర్డు ఏర్పాటుపై గందే సుమిత్‌ను సంప్రదించిన వెంటనే ఏర్పాటుచేయించి తన తల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ గందే అనసూయ జన్మదిన సందర్భంగా శనివారం కొబ్బరికాయ కొట్టి కమాన్ బోర్డును ప్రారంభించారు. కార్యక్రమంలో హన్మంతు, రఘు, రాజు, ప్రవీణ్, నందు, వకిల్ రవి, మహేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మాత మాణికేశ్వరికి పాదపూజ

నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రానికి సమీపంలోని పగిడిమారి సమీపంలోని శనివారం ఆశ్రమ కమిటీసభ్యులు మాతా మాణికేశ్వరికి పాదపూజ నిర్వహించారు. ఉదయం నరసింహాసన పూజ, మహా మంగళహారతి, భజన సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల వితరణ, అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో ఆశ్రమ కమిటీ సభ్యులు బండి శివరాంరెడ్డి, దశరథ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి




పేటలో అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

నారాయణపేట: జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో శనివారం ట్రాఫిక్ పోలీసులు ప్రజలు, వాహనదారులకు రోడ్డు నిబంధలపై అవగాహన నిర్వహించారు. ఈ మేరకు.. ట్రాఫిక్ కానిస్టేబుల్ నరేష్ మాట్లాడుతూ.. ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికాకుడదన్నారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే వాహనదారులు మద్యపానం తాగి వాహనాలు నడపొద్దన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు సంతోష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

నర్వ: కుటుంబ సర్వే పేరుతో కొంతమంది కొత్త తరహా దోపిడి చేసే అవకాశం ఉందని వీరిపై అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ కురుమయ్య అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో దీనిని ఆసరగా చేసుకుని సైబర్ కేటుగాళ్లు దోపీడీలకు పాల్పడొచ్చన్నారు. సర్వే పేరుతో ఇంట్లోకి వచ్చే అపరిచిత వ్యక్తులకు బ్యాంక్ అకౌంట్, బయోమెట్రిక్, పోన్‌నంబర్, ఓటీపీలు తీసుకుని సైబర్ నేరాలకు పాల్పడే అవకాశం ఉందని జాగ్రత్తగా ఉండాలన్నారు.

ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

గద్వాల అర్బన్: నిబంధనలకు విరుద్ధంగా సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికారి ప్రతినిధి సుభాన్, యూఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగస్వామి, బీఆర్ఎస్వీ నాయకుడు మాజ్ డిమాండ్ చేశారు. రెండో శనివారం సెలవు దినం తరగతులు నడుపుతున్నా.. జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేటు పాఠశాలల వద్ద వారు నిరసన వ్యక్తం చేసి తరగతులు బంద్ చేయించారు. స్పెషల్ క్లాసుల పేరిట రెండో శనివారం, ఆదివారాల్లో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

కార్మికులకు ప్రమాద బీమా

ఆత్మకూర్: మున్సిపాలిటీలో ఔట్‌సోర్సింగ్ విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులతో పాటు వాటర్‌మెన్లకు మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి ఆధ్వర్యంలో శనివారం సమగ్ర రక్షణ ప్లాన్ (ప్రమాద బీమా) ద్వార బీమా చేయించారు. ఒక్కొక్క కార్మికుడికి రూ.750 చొప్పున బీమా ప్రీమియం పోస్టల్ సిబ్బందికి చెల్లించారు. నిత్యం పట్టణ పరిశుభ్రతకు శ్రమిస్తున్న కార్మికుల సంక్షేమం కోసం చైర్‌పర్సన్ తన సొంత డబ్బులను వెచ్చించి బీమా చేయించడం సంతోషంగా ఉందని కార్మికులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శశిధర్, కౌన్సిలర్లు, వార్డుల అధికారులు పాల్గొన్నారు.



స్వర్ణకారుల అభ్యున్నతికి కృషి



ఆత్మకూర్: శ్రీవిరాట్ విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆత్మకూర్ మండల అధ్యక్షుడిగా డీకే విశ్వప్రకాష్ ఆచారి ఎన్నికయ్యారు. శనివారం ఆత్మకూర్‌లో శ్రీవిరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకొన్నారు. మండల ఉపాధ్యక్షుడిగా జన్నారం నరేష్, ప్రధాన కార్యదర్శిగా బాలరాజు, కోశాధికారిగా భాస్కర్‌చారి, గౌరవ సలహాదారులుగా శాంతాచారి, యాదయ్యచారి, మురళీధర్, బంగారు భాస్కర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశ్వబ్రాహ్మణుల, స్వర్ణకారుల అభ్యున్నతికి పాటుపడాలని కోరారు.

నేడు బొడ్రాయి ప్రతిష్ఠ

కృష్ణా: మండల కేంద్రంలో ఆదివారం ఉదయం 10గంటలకు నూతనంగా ఏర్పాటు చేయనున్న నూతన బొడ్రాయి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు అమర్‌కుమార్ దీక్షిత్, మహదేవ్ తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఉత్సవాలకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితోపాటు నేరడగం, హిందుపూర్‌కు చెందిన పీఠాధిపతులు హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బర్మనోళ్ల సురేష్, నాగేష్, మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ జీహెచ్ఎంఏ జిల్లా అధ్యక్షుడి ఎన్నిక



నారాయణపేట: టీఎస్ జీహెచ్ఎంఏ జిల్లా అధ్యక్షుడిగా కృష్ణా మండలం ముడుమాల్ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం నిజాముద్దీన్‌ను నిడ్జింత జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్‌వీఎం హాల్‌లో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కో– శాధికారిగా బాలాజీ, రాష్ట్ర కౌన్సిలర్‌గా శంకర్‌నాయక్, సత్యనారాయణ సింగ్‌లను ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ.. జీహెచ్‌ఎంల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంలు కృష్ణారెడ్డి, శేఖరయ్య, గౌరమ్మ, కుసుమ, భారతి, చంద్రకళ, గోవర్ధన్ పాల్గొన్నారు.

గుట్కాపాకెట్ల పట్టివేత



మక్తల్: మండలంలోని జక్లేర్‌లో ఓ ఇంట్లో అనుమతిలేకుండా విక్రయిస్తున్న నిషేధిత గుట్కా పాకెట్లను శనివారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు. గ్రామంలోని ఓ కిరాణ షాపుల్లో గుట్కా పాకెట్లు కర్ణాటక రాష్ట్రం నుంచి అక్రమంగా తీసుకొచ్చి అమ్ముకుంటున్నారని తెలిపారు. గ్రామానికి చెందిన ఓ కిరాణ షాపులో అమ్ముతున్న గుట్కాపాకెట్లను పోలీసులు దాడులు చేసి పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ప్రతి ఒక్కరూ ఓటుహక్కు పొందాలి

ఊట్కూరు: అర్హులైన యువతి, యువకులు ఓటు హక్కును పొందాలని తహసీల్దార్ రవి పేర్కొన్నారు. శనివారం మండలంలో ఆయా గ్రామాల్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18ఏళ్ల వయస్సు కలిగిన యువతి, యువకులు ఓటు హక్కును పొందాలన్నారు. శనివారం, ఆదివారంలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అడ్రస్‌లు, పేర్లు, మార్పునకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ, బీఎల్‌ఓలు ఆనందమ్మ, విజయలక్ష్మీ, శివప్ప, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో బీఎల్‌ఓల ఆధ్వర్యంలో ఓటరు నమోదు సాగింది. 18సంవత్సరాలు నిండిన యువత ఓటు నమోదు చేసుకునేందుకు గ్రామస్తులకు అవగాహన కల్పించినట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ సురేష్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో బీఎల్‌ఓలు సురేష్, యాదయ్య, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



ఓటర్ ప్రత్యేక శిబిరాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

కోస్గి: 18సంవత్సరాలు నిండిన వారందరూ ఓటర్లుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులు సూచించారు. శనివారం, ఆదివారం రెండురోజులపాటు చేపట్టిన ప్రత్యేక ఓటు నమోదులో భాగంగా బీఎల్‌ఓలు ఆయా కేంద్రాల్లో దరఖాస్తులు తీసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.



మాగనూర్‌లో



కోస్గిలో దరఖాస్తు తీసుకుంటున్న బీఎల్‌ఓ

ఆరాధనోత్సవాల కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మఠం సభ్యులు

నారాయణపేట: జిల్లా కేంద్రంలోని సుభాష్‌రోడ్‌లో సద్గురు అవధూత నర్సింహస్వామి ఆరాధన మహోత్సవాల కరపత్రాన్ని శనివారం మఠం కమిటీ సభ్యులు ఆవిష్కరించి మాట్లాడారు.. ఈనెల 18నుంచి 20వరకు 3రోజులపాటు వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ సాయంత్రం 6గంటలనుంచి విజయవాడకు చెందిన బాల అవధూత ప్రకాశానంద సరస్వతిస్వామి వార్లచె ఆధ్యాత్మిక ప్రవచనం ఉంటుందన్నారు. ఈ ఉత్సవాల్లో పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

కోయిల్‌కొండ: రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయాన్ని చేయాలని జిల్లా రిటైర్డ్ విద్యాధికారి విజయ్‌కుమార్ అన్నారు. 'బాపు బాటలో సత్యశోధన' 100రోజుల్లో 1000కిలోమీటర్ల పాదయాత్రలో భాగంగా శనివారం గార్లహాడ్ గ్రామంలో ఆయన పర్యటించారు. ఈసందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామాలు పటిష్ఠం కావాలంటే గాంధీ మార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఆంజనేయులు, శ్రీహరిగౌడ్, నాయకులు వెంకట్రామిరెడ్డి, మల్లయ్యగౌడ్, వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా రిటైర్డ్ విద్యాధికారి విజయ్‌కుమార్